క్లుప్తంగా

రాఖీల చీరతో పెద్దమ్మ తల్లికి అలంకరణ


రాఖీల చీరతో పెద్దమ్మ తల్లి

మోత్కూరు: రాఖీ పండుగ సందర్భంగా మోత్కూరులోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాఖీలతో రూపొందించిన వస్త్రంతో పెద్దమ్మ తల్లిని పూజారి లక్ష్మణమూర్తి ఆదివారం అలంకరించారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు జిల్లా పద్మ, వేణు దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, భక్తులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కుంగ్ ఫూ, కరాటే దోహదం

భువనగిరి : ఆత్మరక్షణకు కుంగ్ ఫూ, కరాటే దోహదపడతాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో టైగర్స్ కుంగ్ ఫై అకాడమి రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 4వ జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే, తైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలతో పాటు షీల్డ్‌లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేశం, మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ, అవేజ్‌చిస్తీ, వెంకట్‌నాయక్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం

మోత్కూరు : సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అంబటి నాగరాజు, రాధ దంపతులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు దాత అంబటి నాగరాజు, తండ్రి అంబటి రమేషలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుజాత, మల్లమ్మ, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి యాదయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు కృష్ణమూర్తి గౌడ్, వీరస్వామి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పిచ్చి కుక్క దాడిలో మహిళకు గాయాలు

అడ్డగూడూరు: పిచ్చి కుక్క దాడిలో మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాల్వ గ్రామంలో జరిగింది. లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన బొమ్మగాని ఎల్లమ్మ వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్తుండగా పిచ్చి కుక్క ఆమెపై దాడి చేసి చేతిని గాయపర్చింది. ఆమె గట్టిగా అరవడంతో స్థానికులు కుక్కను తరిమిట్టారు. ఆమెకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మండల వైద్యాధికారి ఆమెను హైదరాబాద్‌లోని కోరంటి ఆస్పత్రికి తరలించారు. అంతకుముందే గ్రామంలో మూడు గేదెలపై పిచ్చి కుక్క దాడి చేసిందని గ్రామస్తులు తెలిపారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని రాజన్న గూడెం వరకు నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో జరిగిన బోనాల పండుగలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డు నిర్మాణంలో తీవ్రమైన జాప్యంపై జరుగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్ని ఎంపీ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి ఆయన ఆర్‌అండ్‌బీ డీఈ సురేందర్‌తో మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, కౌన్సిలర్లు మల్లమ్మ, సుజాత, శ్రీధర్‌రెడ్డి, యుగేందర్, వెంకన్న, యాదయ్య, రమేష్ పాల్గొన్నారు.

స్పందించిన దాతలు

సాక్షి ఎఫెక్ట్..

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని బస్వలింగేశ్వర కాలనీకి చెందిన కర్నాటి నర్సింహ స్వామి క్లోమగ్రంధి క్యాన్సర్‌తో బాధపడుతూ పేదరికంతో వైద్యం చేయించుకోలేని దీన స్థితిలో ఉండగా.. శనివారం సాక్షి దినపత్రికలో 'నిరుపేద కార్మికుడిని ఆదుకోరు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి దాతలు స్పందించారు. ఆదివారం మోటకొండూర్ మండలం చాడ గ్రామానికి చెందిన జక్క రోషిరెడ్డి రూ.10వేలు, పోచంపల్లి పట్టణానికి చెందిన పలువురు చీరల ఆన్‌లైన్ వ్యాపారులు రూ.6వేల వరకు ఆర్థిక సహాయాన్ని బాధితుడి ఫోన్‌పే నంబర్‌కు పంపించారు. దాతలు ముందుకు వచ్చి ఆదుకో వాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : పట్టణానికి చెందిన పోచం బాలాజీ అనారోగ్యంతో నాచారం ఈఎస్‌ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆదివా రం అతడి బాల్య స్నేహితులు ఆయనను పరామర్శించారు. వైద్య ఖర్చుల కోసం రూ. రూ.66 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రాపోలు సుదర్శన్, పసల విజయ్, బద్దం శ్రీధర్‌రెడ్డి, శ్రీను, రాజశేఖర్, కిరణ్, ప్రసాద్, చందు, శ్రీను, అంజయ్య పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


యాదగిరిగుట్ట : పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య


భువనగిరి : పాపన్న విగ్రహానికి నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

యాదగిరిగుట్ట: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా పట్టణంలోని గౌడ భవన్ వద్ద గల పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాగౌడ్, నాయకులు కలకుంట్ల బాల్‌నర్సయ్యగౌడ్, పచ్చిమట్ల మనోజ్‌గౌడ్, కానుగు బాలరాజుగౌడ్, బందారపు భిక్షపతిగౌడ్, సీస కృష్ణగౌడ్, మచ్చ నర్సింహగౌడ్, ఉపేందర్‌గౌడ్, ఎరుకల హేమేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషి చేయాలి

భువనగిరి : సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఖిలా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కూర వెంకటేశం, పోత్నక్ ప్రమోద్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా స్థానిక ఖిలా వద్ద ఆయన విగ్రహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సినీ నటుడు పంజాల జైహింద్‌గౌడ్, నవ సంఘర్షణ సమితి జాతీయ నాయకులు పరిటాలరవి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్, శంకర్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం, తాజ్‌పూర్ గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్, రంగస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆముదాల రమేష్, రమేష్ గౌడ్, గుండ్లపల్లి సుధాకర్, ఎల్లయ్య, రాగల రాజేశ్వర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు రంగా కొండల్, భిక్షపతి, కొముర‌య్య, శ్రీశైలం పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని బీజేపీ నాయకుడు బూర్గు మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో హన్మాపురం గ్రామంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆముదాల రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి, పెద్ద గౌడ్ రంగ మల్లేష్, పాలకూల బాలనరసింహ, నాగపూరి కొండల్, బిచ్చల మైసయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక గౌడ సంఘం భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శంకర్, వెంకటేష్, ప్రవీణ్ ఎగ్గిడి శ్రీశైలం పాల్గొన్నారు.


చౌటుప్పల్ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయసాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మున్సిపాలిటీ, ఓబీసీ మోర్చా, మండల గౌడ కమిటీ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా కొండగడపలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నిలిగొండ మత్స్యగిరి, మొరిగాల రాజయ్య, శ్రీనివాస్, భాస్కర్, తండ సత్తయ్య, రాచకొండ బాలరాజు, గనగాని నర్సింహ, బీసు సత్యం గౌడ్, యాదగిరి, శ్రీధర్ గౌడ్, పాముకుగుండ్ల రవి, బుర్ర యాదగిరి, బీసు యాదగిరి, పాండు, మల్లేష్, రమేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలం కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు బవండ్లపల్లి బాలరాజు, జిల్లా నాయకులు పులి భిక్షం, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేనా అధ్యక్షుడు పరిటాల రవి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కూనురు మల్లేశం, ఎర్ర రవీందర్, కూనురు శ్రీనివాస్, మునుకుంట్ల లెనిన్, బైరు రామక్రిష్ణ, బాలగోని నర్సింహ, సుర్వి హరిబాబు, ఎర్ర కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలో మండల పరిధిలోని అజింపేట గ్రామంలో గౌడ సంఘం నాయకులు


భువనగిరి రూరల్ : పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని సైదులు ,లింగాల యాదగిరి, నిమ్మల ఈశ్వర్, మొగులయ్య దశరథ, రామస్వామి, నరసింహ, పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కొండూరు అజయ్య, బత్తిని దేవేందర్, పబ్బు ఉపేందర్ బోస్, పబ్బు సురేందర్ ,బత్తిని సహదేవ్, పబ్బు స్వామి, మునుకుంట్ల ధనంజయ, మారగోని సత్యనారాయణ, వెంకటేశం , సాయి, సత్తయ్య, రాగిరు సత్యనారాయణ, బత్తిని పెద్ద నగేష్, నరేష్, నాని, పెద్ద సత్యనారాయణ, మల్లేశం, రవీందర్, సైదులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తంగడపల్లి చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, నాయకులు చింతకింది అంజయ్య, చెన్నగోని అంజయ్యగౌడ్, మల్లయ్య, విజయసతీష్, జంగయ్య, శ్రీనివాస్, రమేష్, ఎం.సత్యనారాయణ, మల్లేష్, సుర్వి నర్సింహ్మగౌడ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల నర్సయ్య, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, గుండెగాని అయిలయ్య, పోతగాని మల్లేశం గౌడ్, పంజాల వెంకటేష్, నాతి రాజు, జహంగీర్ గౌడ్, రంగ స్వామి, పరకాల అంజయ్య పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు


మోత్కూరులో..

రాజాపేట : మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కేజీఎస్ సంఘం అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర సభ్యులు, మహేందర్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడు గోపాల్ గౌడ్, యాదగిరి, ఉప్పలయ్య , భిక్షపతి, కేదారి, ప్రవీణ్, వెంకటయ్య, నరేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో ఆదివారం కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్‌గౌడ్, కార్యదర్శి మక్తాల పోచయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు తండ వెంకటేశ్, మక్తాల పోచయ్యగౌడ్, యాదయ్య, యాదగిరి, బాల్‌రాజు, మల్లేశ్, యాదయ్య, రమేశ్, వెంకటేశం, బస్వయ్య, శ్రవన్, బాలమైసి దుర్గాదాస్, తంతరపల్లి శ్రీను, కృష్ణ, నర్సింహ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మండల గౌడ్ సంఘం అధ్యక్షుడు తూంకుంట బాల్ రాజ్,ఈశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే రాజ్యాధికారం


సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ

గుండాల : పోరాటాలతోనే రాజ్యాధికారం లభిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గుండాలలో నూతనంగా నిర్మించిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గీత కార్మికులు శ్రీ కంఠమహేశ్వర స్వామికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, విగ్రహ దాత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, ఎపాండరి, ఎస్.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాస్, గూడ రాజబోస్, ఎస్.రామచంద్రయ్య, పి.నారాయణ, అయిలయ్య, కవి, గాయకుడు కొదారి శ్రీనివాస్, దార సైదులు పాల్గొన్నారు.

బొమ్మగాని ధర్మభిక్షం, సర్వాయి పాపన్న విగ్రహాల ఆవిష్కరణ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న, బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల దాత కప్పల సోమయ్య, తాజా మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య, మాజీ వైస్ ఎంపీపీ బాషబోయిన పద్మ, గౌడ సంఘం అధ్యక్షుడు సూదగాని మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెల్ల రమేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, వేముల భిక్షం, మారుపాక వెంకటేషం, సత్యనారాయణ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

యాదగిరిగుట్ట: పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిని అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, కల్లెపల్లి మహేందర్, పేరబోయిన మహేందర్, గోరేటి రాములు, పెంటయ్య, గోపగాని రాజు, రాజు, గీతా గుండు వెంకటేష్, పి.మహేష్, శంకర్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : నిందితులకు కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు ఆదివారం స్థానిక బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, పుట్ట రమేష్, మరిపెల్లి రాములు, దాసరి లక్ష్మయ్య, కోట శంకర్, పెంటయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

వలిగొండ : మండలంలోని పులిగిల్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుకున్న 2002 - 03బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగరాజన్, భిక్షపతి, అంజయ్య, ఎండీ అఫ్జల్, చక్రపాణి, వెంకటయ్య, రఘు, విద్యార్థులు పల్లెర్ల మహేష్, బుగ్గ కేశనాగులు, తొండల సతీష్, బాలకృష్ణారెడ్డి, శ్రీను, మల్లేష్, ప్రవీణ్, రాజు,భాగ్యలక్ష్మి, పుష్ప, సబిత, సత్యలక్ష్మి, కిషోర్, కిష్టయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకా రక్షాబంధన్


రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రతినిధులు

చౌటుప్పల్ : అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకా రక్షాబంధన్ అని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డిలు అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, గాంధీగ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ప్రదానకార్యదర్శి డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ప్రతినిధులు బొబ్బిళ్ల సంధ్య, ముటుకుల్లోజు నీరజ, మునుకుంట్ల పద్మ, వనం మమత, సూరోజు శోభారాణి, సుర్వి మంజుల, రాధిక, స్వప్న, సంధ్య, విజయ, జయశ్రీ, ఝా న్సీరాణి, పేరేపల్లి పుష్ప, శ్రీవిద్య, శారద పలువురు గాంధీగ్లోబల్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వ్యవసాయ బావిలో పడి కాడెద్దు మృతి

అడ్డగూడూరు: మండల పరిధిలోని అజీంపేట గ్రామంలో ఆదివారం కాడెద్దు ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందింది. అజీంపేట గ్రామానికి చెందిన రైతు నోముల పిచ్చయ్య తన పత్తి చేనులో గుంటుక తోలిన తర్వాత ఎద్దును మేతకు తోలుకెళ్తుండగా దారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో ఎద్దు కాలు జారిపడి మృతిచెందింది. ఎద్దు మృతితో రూ.60వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

ఎన్‌డీసీసీ బ్యాంక్ మంజూరు చేయడం హర్షణీయం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సహకారంతో బ్యాంక్ మంజూరైందని తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్, భిక్షపతి, రమేష్, వెంకన్న, అరుణ, అజీమోద్దీన్, నాతి రాజు, నర్సయ్య, మాద సత్తయ్య పాల్గొన్నారు.

ఎస్‌ఓటీ పోలీసుల దాడులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా ఇతర సిలిండర్లలోకి రీఫిలింగ్ చేస్తున్న దుకాణంపై ఆదివారం ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. దాడుల్లో రెండు రాయితీ సిలిండర్లు(పెద్దవి), ఇతరులకు విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన ఆరు చిన్న సిలిండర్లు, రీఫిలింగ్‌కు ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. దుకాణ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్‌లకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆరె యాదగిరిగౌడ్‌కు నివాళి

యాదగిరిగుట్ట: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదగిరిగౌడ్ దశదిన కర్మను ఆదివారం పట్టణంలోని శ్రీరామ్ నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయ న వెంట పాండవుల భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ సోదరుడు సట్టు కనకేష్ మృతి చెందాడు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్, మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు వేర్వేరుగా బాధిత కుటుబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, భాస్కర్ గౌడ్, వీరేషం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా బోనాల సందడి


భువనగిరి : బోనాలు ఎత్తుకొని పోచమ్మ దేవాలయానికి వస్తున్న మహిళలు

భువనగిరి : పట్టణంలోని పలు కాలనీల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. అర్బన్‌కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల అమరేందర్, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ కుశంగుల ఎల్లమ్మరాజు పాల్గొన్నారు. పట్టణంలోని పోచమ్మ వాడలోని పోచమ్మ తల్లికి మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు.

భువనగిరి రూరల్ : మండలంలోని తాజ్‌పూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం దుర్గమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, చింతల శంకర్, చుక్క స్వామి, ఓరుగంటి నాగయ్య గౌడ్, అంజనేయులు, నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, సావన్‌కార్ వెంకన్న, రావి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

మద్దెలమ్మ బోనాలు..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మద్దెలమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల విన్యాసాలు మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణబాలకృష్ణ, ఆలయ అధ్యక్షుడు గోశిక స్వామి, మాజీ ఎంపీటీసీ గోశిక సుమతికరుణాకర్, ప్రతినిధులు గోశిక రవి, గుర్రం నర్సింహ్మా, గంజి రామచంద్రం, జిల్లా నర్సింహ్మా, గోశిక రాజేందర్, వనం రాజు, బాల్యం చంద్రయ్య, కోడి కవిత, వనం జయశ్రీ, గోశిక నర్సింహ్మా, భావనాఋషి, బడుగు బాలరాజు, గోశిక అంజయ్య, భిక్షపతి, వనం ధనుంజయ్య, గోశిక బాలరాజు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని తుప్రాన్‌పేటలో ఆదివారం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి,మాజీ సర్పంచ్ జంగయ్య, లింగస్వామి, బాలకృష్ణ, శేఖర్, అంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా ఎత్తుకుని వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు కాటేపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్టెల ఊరేగింపులు, మహిళలు పెద్ద ఎత్తున బోనాలను గ్రామదేవతల డప్పు చప్పుళ్లతో తీసుకెళ్లి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లి, మర్యాల గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో బోనాలను తీసుకువచ్చి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కుర్మిండ్ల దామోదర్ గౌడ్, సుర్వి గోవింద్ గౌడ్,కుర్మిండ్ల అనిత ఈశ్వర్ గౌడ్, బోయిని లత నర్సింహ, నాయకులు ప్యారారం రాములు, లక్ష్మారెడ్డి, గణేష్, రమేష్, నరేష్ చారి, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.


చౌటుప్పల్ : బోనాల వేడుకల్లో శివసత్తుల విన్యాసాలు


బొమ్మలరామారం : మేడిపల్లిలో..


చౌటుప్పల్ : బోనం ఎత్తుకుని వస్తున్న యువతి


భువనగిరి : పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


ఆత్మకూరు(ఎం): రహీంఖాన్‌పేటలో..

పోలీస్ అమరవీరులకు నివాళి

ఆత్మకూరు(ఎం): 2006లో ఆగస్టు 15న ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్‌పై జరిగిన మావోయిస్టుల దాడిలో మృతి చెందిన ఎస్‌ఐ చాంద్‌పాష, ఏఎస్‌ఐ సుల్తాన్‌మోహినోద్దీన్, హోంగార్డు లింగయ్యల వర్ధంతిని ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరులైన పోలీసుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ఎస్. కృష్ణయ్య , ఏఎస్‌ఐ సైదులు తదితరులు ఉన్నారు.


నివాళులర్పిస్తున్న పోలీసులు

మాడ్గుల నర్సారెడ్డి సేవలు చిరస్మరణీయం


మాడ్గుల నర్సారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మాడ్గుల నర్సారెడ్డి సేవలు చిరస్మరణీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దగూడెం గ్రామంలో మాడ్గుల నర్సారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నర్సారెడ్డి వ్యాపార రంగంలో అంచెలంచెలుగా ఎదిగి వందలాది కుటుంబాలకు ఉపాధి కల్పించారని కొనియాడారు. మాడ్గుల నర్సారెడ్డి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు నర్సారెడ్డి కుటుంబ సభ్యులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పక్కీరు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, మన్నెం వెంకట్‌రెడ్డి, తడక వెంకటేశం, సామ మధుసూదన్‌రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, కందాడి యాదిరెడ్డి, గట్టు రాంరెడ్డి, మేకల రామకృష్ణారెడ్డి, పక్కీరు సుధాకర్‌రెడ్డి, మాడ్గుల కృష్ణారెడ్డి, డాక్టర్ స్వప్నకుమారి, వాణి, విజయలక్ష్మి, సుజాత, సునిత, పద్మజ, విష్ణువర్ధన్ రెడ్డి, సుజాత, ప్రదీప్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, కౌశిక్ రెడ్డి, స్వామిరెడ్డి, పక్కీరు యాదిరెడ్డి, ఒంటెద్దు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.